



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 05 నవంబర్ 2025


## కొనుగోలు ప్రారంభం కాక... ప్రైవేటుకు

# తరలుతున్న ధాన్యం



**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రారంభం కాక కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన వరి ధాన్యాన్ని మంగళవారం పలువురు రైతులు కొనుగోలు కేంద్రం నుండి ప్రైవేటు మిల్లులకు తరలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో తరచుగా కురిసే వర్షాలకు కొనుగోలుకు సిద్ధమైన ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి దాన్యం శుద్ధి చేసి తూకానికి సిద్ధం చేసిన ఇప్పటివరకు

మిగతా 2 లో..

## జీవితంలో గెలవాలంటే

# క్రమశిక్షణ ముఖ్యం

### సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

### బట్టి చదువులకు స్వాస్తి చెప్పాలి

### ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

యువత గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విద్యార్థులకు తెలియజేశారు. మెదక్ పట్టణంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజనోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని



మిగతా 2 లో..

# సైబర్ నేరస్తుల పట్ల, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని వట్టిపల్లి ఎస్సై లవ కుమార్ తెలియజేసినారు. దేశంలోనే తెలంగాణ సైబర్ నేరాల సమోదులో రెండవ స్థానంలో ఉంది. కాబట్టి ఎవరైనా సైబర్ నేరగాళ్ల మోసానికి గురి అయితే! డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు సైబర్ క్రైమ్ గవర్నమెంట్ ఇన్ ద్వారా లేదా హెల్ప్ లైన్ నంబర్ 1 9 3 0 కు కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. మంచి మేధావులను సైతం సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. ఆకర్షణీయమైన భాషతో ఫోన్లో చాలా చక్కగా మాట్లాడుతూ! కొత్త కంపెనీ లేదా సంస్త పేరు మీద పెట్టుబడి పెడితే మంచి లాభాలు అందిస్తామని, డబ్బులు బదిలీ చేసుకుంటున్నారు. నకిలీ ఐపిఒ మోసం, నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం మోసం ,పార్ట్ టైం జాబ్ మోసం ,ఈ విధంగా పలు మోసాలు చేసి డబ్బులు బదిలీ చేసుకుంటారు.కావున ! ఆధార్ నంబరు అడిగిన, పాన్ కార్డు లేదా యపిఐ నెంబర్ అడిగిన ,అకౌంట్ నెంబర్ అడిగినా, ఒటిపి

మిగతా 2 లో..

## ప్రతి పేదోడికి నాణ్యమైన ఉచిత బియ్యం

# పారదర్శకంగా అందాలి

### తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులమంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్



మిగతా 2 లో..

# మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలి

## జిల్లా కలెక్టర్.....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లాలో రైతులతో పాటు మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు.మంగళవారం రోజున కలెక్టర్ శిబిర కార్యాలయంలో 2025-26 కాటన్ మార్కెట్ యంఎస్పి క్రింద పత్తి సేకరణకు సంబంధించి మిల్లర్లు, అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్ 4 ఎంపిక విధానం వలన జిల్లా పరిధిలో మొత్తం 22 జిన్నింగ్ మిల్లులకు గాను 10 మిల్లులో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని తెలిపారు. మిల్లర్లతో పాటు రైతులు ఇబ్బందులకు లోనుకాకుండా ఇరువురికి సహాయ సహకారాలను అందించేలా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రైతులు పండించిన పంటను మిల్లుల సామర్థ్యాన్ని బట్టి పూర్వ జిల్లాల పరిధిలో యాప్ ద్వారా రైతులే మిల్లులను ఎంచుకో గలుగుతారని, మిల్లుల సామర్థ్యాన్ని మించి పంట నిల్వలు ఉన్నట్లయితే, మరో మిల్లుకు పంటను తరలించుకునే అవకాశాన్ని సైతం రైతులకు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతు సమస్యల పరిష్కారానికి అధికారులతో పాటు మిల్లర్లు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలని. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను



మిగతా 2 లో..

# అన్నదాతకు తీరని నష్టం



మిగతా 2 లో..

# జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యం



(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ఒక్కటే మార్గం అన్నారు. బట్టి చదువులకు స్వాస్తి చెప్పి విశ్లేషణాత్మకంగా చదవాలన్నారు. లక్ష్యం చేరాలంటే సోషల్ మీడియాను దూరంగా ఉంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళా క్రికెట్లో భారత మహిళా జట్టు విజయం సాధించి 140 కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని చురగొన్నారని గుర్తు చేశారు. యువతలో గెలుస్తానని తపన ఉండాలన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశ క్రీడల్లో వెనుకంజులో ఉందన్నారు. దాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి యువకులందరూ కృషి చేయాలి అన్నారు. ప్రతి వ్యక్తిలో యోగా నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. యువకులు తల్లిదండ్రులు ఆశయాలని నెరవేరుస్తూ వాళ్ళ లక్ష్యాలను సాధించాలని కోరారు. తెలంగాణ నుంచి నిక్కత్ జరీన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రం అందించి, శలువతో ఎంపీ రఘు నందన్ రావు సత్కరించారు కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి పేదోడికి నాణ్యమైన ఉచిత బియ్యం పారదర్శకంగా అందాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఒడ్డి, సభ్యురాలు భూక్యా జ్యోతి, ఇతర సభ్యులునర్సాపూర్ పట్టణంలో సరసమైన ధరల దుకాణం పరిశీలన అనంతరం, నర్సాపూర్ పట్టణంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ రెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో మధ్యన భోజనంలో నాణ్యత సరిగా లేదని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సంజాయిషి ఇవ్వాలని డి ,ఈ,ఓ ను ఆదేశించారు.భద్రత, నాణ్యత, ప్రారంభ నిల్వలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను వారు పరిశీలించారు ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద, రేషన్ డీలర్లకు న్యాయం జరిగేలా చూసుకోవడానికి రేషన్ బియ్యాన్ని బ్యాగుల లెక్కింపు ఆధారంగా కాకుండా ఖచ్చితమైన బరువు ఆధారంగా పంపిణీ చేయాలని ఆయన నొక్కి చెప్పారు.ప్రతి పేదోడి కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తుందని దాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సరఫరా చేసే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలనితెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వివరించారు.ప్రతి పేదోడికి రేషన్ బియ్యం అందాలి బియ్యం నాణ్యత బియ్యం సరఫరా రేషన్ కార్డుల వివరాలు తెలుసుకున్నారు.ప్రతి రేషన్ షాప్ లో వస్తువుల నిల్వ, పంపిణీ నమోదు పద్ధతులు, కార్డుదారులకు సరైన విధంగా సరుకులు అందిస్తున్నారా అన్న అంశాలను పరిశీలించారు. ఎంఎల్ఎస్ ప్యాంట్లలో రేషన్ బియ్యం, డీలర్ల ప్రవర్తన, లబ్దిదారులకు పంపిణీ చట్టబద్ధత అంశాల్లో తనిఖీలు నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, అభివృద్ధి సేవలు, నాణ్యత ప్రమాణాలు, పరిశీలించారు.ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం, విద్యా వసతులు, పిల్లల హాజరు, ఏర్పాటు, నిర్వహణను తనిఖీ చేసి ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు.ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నడిపించాలి, లబ్ధిదారులకు పూర్తిగా వర్తింపజేయాలన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజన క్రమంగా, నాణ్యతతో అందించాలి.జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖల సమన్వయం ఉండేలా సూచనలు ఇచ్చారు. ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యుల వెంట డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# అన్నదాతకు తీరని నష్టం

మద్దూరు/మేజర్ న్యూస్....

మద్దూర్ ఉమ్మడి మండల వ్యాప్తంగా తరచుగా కురుస్తున్న వర్షాల దాటికి రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. దీంతో రైతులు ఆరు కాలం కష్టం చేసి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు గ్రామాలలో నీటి ప్రవాహం అధికమై పత్తి పంటలు నీట మునిగి సేకరించుకోవాల్సిన పత్తి మొలకెత్తి రైతులు పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయారు. రేబర్తి గ్రామానికి చెందిన నల్ల బాల్ రెడ్డి అనే రైతు వరి పంటను కోసి ధాన్యాన్ని రేబర్తి వంగపల్లి గ్రామాల మధ్య ఓ కల్వర్టుపై వరి ధాన్యాన్ని ఆరబెట్టగా రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం కల్వర్టులో కొట్టుకపోయింది. పలు గ్రామాలలో కోతకు వచ్చిన వరి పంటలు నేలకొరిగి మొలకెత్తుతున్నాయి. ఆరుగాలం కష్టం చేసి అప్పులు చేసి పంటలు పండిస్తే తీరా చేతికొచ్చే సమయానికి కురిసే అకాల వర్షాలతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నామని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మండల రైతుల కోరుతున్నారు.



# కొనుగోలు ప్రారంభం కాక... ప్రైవేటుకు తరలుతున్న ధాన్యం



(మొదటి పేజీ తరువాయి..)

కాంటాలు వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం శుద్ధి చేసి బస్తాల్లో నింపిన తూకం వేయడం లేదని దీంతో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం బస్తాలు తడిసాయని పలువురు రైతులు తెలిపారు. రోజు కురుస్తున్న వర్షానికి చేతికొచ్చిన వరి ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తి తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని దీంతో కొనుగోలు కేంద్రం నుండి తీసుకెళ్లి ప్రైవేటుకు అమ్ముకుంటున్నట్లు రైతులు వాపోయారు. మండలంలో అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు పలు కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రారంభం గాక రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన తూకం వేసి ధాన్యాన్ని సేకరించాలని మండలంలోని ఆయా గ్రామాల రైతుల కోరుతున్నారు.

# సైబర్ నేరస్తుల పట్ల, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

అడిగినా, తెలియని వ్యక్తుల ఫోన్ వచ్చిన, యూట్యూబ్లో వివిధ ఆకర్షనీయమైన లింకులు పంపిన, లక్కీ డ్రా పంపిన, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు ఆకర్షణకు గురికాకూడదు. అందరు కూడా దయచేసి, పైన పేర్కొనబడిన విధానంలో జాగ్రత్తగా ఉండాలని, ఎవరు మోసపోయి, తమ కష్టార్జితం పాడు చేసుకోకూడదని,ఎస్ఐ,లవకుమార్, సిబ్బంది ప్రజలను కోరుచున్నారు.

# మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలి



(మొదటి పేజీ తరువాయి..)

సుదూర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకొని ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సీసీఏ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సామర్థ్యం మేరకు మిల్లుకు పంటను తరలించాలని, తేమ శాతాన్ని పరిగణలోకి తప్పకుండా తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు పంటను తరలించడానికి ముందే ఆరబెట్టుకొని ఆ తరువాతే కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డియం మార్కెటింగ్ నాగరాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కృషి ఫలించింది... పాలిటెక్నిక్ కళాశాల స్థాపన...

ప్రాంతీయ యువతకు విద్య దిశగా పెద్ద అడుగు...

విద్య అభివృద్ధికి నాంది దశాబ్ద కృషితో పాలిటెక్నిక్ కళాశాల...

అతి త్వరలో శాశ్వత ప్రతిపాదనకు పాలిటెక్నిక్ కళాశాల భవనం...

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గం అంటేనే ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చేరు. మెరుగైన ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని గత 12 సంవత్సరాలుగా కృషి చేయడం మూలంగానే నేడు కళాశాల ఏర్పాటయిందని ఆయన అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల కోసం శాశ్వత భవన నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం. కొత్త భవనం నిర్మాణానికి స్థలం గుర్తింపు పూర్తయింది. విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాస్, విజయ్ కుమార్ నాగరాజు అశోక్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థి ని ,విద్యార్థులు పాల్గొన్నారు

## ఫార్మర్ నిబంధనల మేరకే

# పత్తి కొనుగోలు చేయాలి..

## మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

సీసీఐలో పత్తి కొనుగోళ్లు చేసేందుకు కొత్తగా తీసుకవచ్చిన కపాస్ యాప్ తో రైతులకు ఇబ్బందులు పడుతున్నారని , అందుకు పాత పద్ధతిలోనే సీసీఐ కొనుగోళ్లు చేపట్టాలని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల కేంద్రమైనమునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి కొత్తగా సీసీఐ తీసుకవచ్చిన కపాస్ యాప్ తో రైతులు పడరాని పాట్లుపడుతున్నారన్నారు. అలాగే ఫస్ట్ లెవల్, సెకండ్ లెవల్, థర్డ్ లెవల్ అంటూ నిబంధనలు పెట్టి రైతులకే ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీసీఐ కొనుగోళ్లలలో ఎకరాకు 12క్వింటాళ్ల చొప్పున కొనుగోళ్లు చేస్తే.. కొత్తగా తీసుకవచ్చి కపాస్ యాప్ తో ఎకరాకు 7క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కపాస్ యాప్ ను తొలగించి పాత పద్ధతి ద్వారా పత్తి కొనుగోళ్లను చేపట్టి రైతులకు ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, నాయకులు సంగమేశ్వర్, విఠల్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## దేవాలయంలో దీపోత్సవం..

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.**

.కార్తీక మాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చన దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు రూపం త్రిశూలం స్వస్తికం త్రిశూలం ఓంకారం ,దీపాలతో మహిళలు దీపోత్సవం నిర్వహించారు. అంతకుముందు శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని అభిషేకాలు అలంకరణ నిర్వహించి భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మరియు ఆలయ ఆవరణలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో మాధవానంద స్వామి ఆశ్రమ ఏర్పాటు పనులు వేగవంతం చేయండి జగ్గారెడ్డి





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రామ్ మందిర్ లో మాధవనంద స్వామి భక్తుల తో సత్సంగ్ చేసేందుకు , భక్తులను కలిసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని రామ్ నగర్ భజన మండలి కి జగ్గారెడ్డి సూచించారు. రామ్ మందిర్ ఆలయం లో ఆశ్రమం నీటి అవసరాలు తీర్చేలా తక్షణమే బోర్ వేయించి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని అన్నారు. మాదవానంద స్వామి తో కలిసి రామ్ మందిర్ లో ఆశ్రమ పరిసరాలను పరిశీలించి భజన మండలి సభ్యులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆశ్రమం లో నిర్వహించే పూజ కార్యక్రమాలకు అనుకూలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని జగ్గారెడ్డి సూచించారు.

## బ్యాంకు ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమన్వయ సమావేశం.




**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...**

.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జి. భవానీ చంద్ర అధ్యక్షతన మంగళవారం నాడు జిల్లా కోర్టు సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య అద్వర్యంలో బ్యాంకుబీ ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ఈ నెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జి. భవానీ చంద్ర మాట్లాడుతూ వచ్చే నెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ నందు మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులుబీ బ్యాంకు మొండి బకాయిలు చిట్ ఫండ్ ఈపి కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి – చేయాలనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జి. భవానీ చంద్ర , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు , బ్యాంకు, ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు..

## రోటరీ క్లబ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో

# విద్యార్థులకు క్రీడ దుస్తులు పంపిణీ




**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస**

మండలంలోని జెడ్‌పీహెచ్ఎస్ సింగితం గ్రామ పాఠశాలలో రోటరీ క్లబ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు మనయ్య ప్రధానోపాధ్యాయులు, జెడ్‌పీహెచ్ఎస్ సింగితం మరియు మాండలిక విద్యాధికారి మనయ్య ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి. అంజయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాజరై, విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయన ఎండిఎం భోజనాన్ని కూడా పరిశీలించారు. కార్యక్రమానికి అధ్యక్షులు కిషన్ , సెక్రటరీ చి. అంజయ్య , క్రీడా దుస్తుల దాత శ్రీ బి. కమలాకర్ రాజు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డి. అంజయ్య గారు రిటైర్డ్ ఎంఈఓ శ్రీ ఎస్. ప్రతాప్ రెడ్డి (రిటైర్డ్ హెడ్‌మాస్టర్), ఈ. శ్రీకాంత్ శ్రీ వెనుగోపాల్ జెడ్‌పీహెచ్ఎస్ సింగితం ఉపాధ్యాయ బృందం, వి. గోపాల్ (MPPS రైకోడ్), ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్ బి. శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ యోజన మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ సర్పంచ్ అంబన్న , రఫీక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం ద్వారా శారీరక ఆరోగ్యం, జట్టు భావన మరియు క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. రోటరీ క్లబ్ సంగారెడ్డి మరియు కమలాకర్ రాజు గారి దాతృత్వం విద్యార్థులకు ప్రేరణాత్మకమని జెడ్‌పీహెచ్ఎస్ సింగితం, పాఠశాల సిబ్బంది ప్రశంసించారు



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్..






**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

తెల్లాపూర్ మున్సిపాలిటీ తో పాటు.. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, తెల్లాపూర్, ఉస్మానగర్ పరిధిలో ఏడు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పూర్తి పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నమని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి, కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఈఓ జన్మదిన వేడుకలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ విద్యాధికారి కుమారస్వామి జన్మదిన వేడుకలను మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ ఆధ్వర్యంలో సిఆర్పిలు ఎంఈఓ కుమారస్వామిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సిఆర్పిలు భాస్కర్, జంగయ్య, మెసెంజర్ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**అందోల్ మేజర్ న్యూస్:**

ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద తుక్కాపురం పులెందర్ కు 60000 వేల రూపాయల చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివరాత్రి చేతుల మీదుగా మండల పరిధిలోని 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు చిక్కులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మరియు ఈ కార్యక్రమంలో నాయకుడు మండల్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గున్నాల నాగప్ప, బహుజన సేనా జిల్లా అధ్యక్షులు బహుజన ప్రసాద్, వార్డ్ మెంబర్ కమ్మరి మహేష్ చారి, మఠం బిక్షపతి, బేగరి దశరథ్, చాకలి మొగులయ్య ,కృష్ణ, ఖాదిరాబాద్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని ధర్మపూర్



గ్రామంలో మంగళవారం నాడు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్ నేతృత్వంలో సిబ్బంది గోశాలలో మరియు ప్రాథమిక పశువైద్య కేంద్రంలో 94 పశువులకు టీకాలు వేయడం జరిగింది, ఈ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి పశు వైద్యాధికారి ఆదిత్యవర్మ సందర్శించి రైతులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్, సిబ్బంది దేవిదాస్, ఏంఎ ఘని, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు నేరం
# అవగాహనతోనే మార్పు సాధ్యం

## చిన్నారుల భవిష్యత్తు చీకటిలోకి నెట్టకండి అధికారులు హెచ్చరిక
## కొండాపూర్ మండలంలో చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం అవగాహన సమావేశం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

బాల్యవివాహాలు సమాజంలో ఇంకా కొనసాగుతున్న దురాచారం , వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో కొండాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విసిపిసి సమావేశంలో బాల్యవివాహాలపై విస్తృత అవగాహన కల్పించారు.

**18 21 సంవత్సరాల వయస్సు పరిమితి తప్పనిసరి**

ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలనే చట్టాన్ని అధికారులు గుర్తుచేశారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజల్లో చైతన్యం పెంచాలి %-% అధికారులు పిలుపు**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం పెంపు అత్యవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రత్నం, యాదగిరి, మానయ్య, గ్రామ పెద్దలు, యువత, తల్లిదండ్రులు, సెక్రటరీ రఘువీర్ గౌడ్, అంగన్వాడీ టీచర్స్ మారుతమ్మ, విజయలక్ష్మి, వనిత, ప్రేమల, ఐకెపి సీసీ నిర్మల, సిఓఏ చందన తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి గ్రామంలో చైతన్య జ్యోతి వెలిగించాలి**

ప్రతి గ్రామంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు ప్రస్తావించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా బాల్యవివాహాల నిర్మూలన సమాజ బాధ్యతగా మారాలి అని సమావేశంలో తీర్మానం చేశారు.

# అరుణాచలం చేరిన సంగారెడ్డి అయ్యప్ప స్వాముల శబరిమల మహాపాదయాత్ర




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో తిరుపతి, కాణిపాకం, అరుణాచలం,శబరిమల వరకు మహా పాదయాత్ర గా బయలుదేరిన స్వాములు సోమవారం అరుణాచలం చేరుకున్నారు. మంగళవారం ఉదయం అరుణాచల గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. స్వామి దర్శనం పూర్తిచేసుకొని శబరి గిరి వైపు పయనమయ్యారు. శబరిమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని సాహితీ రాము గురు స్వామి తెలిపారు.ఇప్పటి వరకు పాదయాత్ర 900 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు.యాత్ర అద్భుతం గా కొనసాగుతుందని స్వాములు ఉత్సాహంగా నడుస్తున్నారని సంగారెడ్డి గురు స్వాములు, మాత స్వాముల ఆశీస్సులు కావాలని రాము స్వామి తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన పట్నం మాణిక్యం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును మంగళవారం సంగారెడ్డి నియోజకవర్గ నేతలతో కలిసి పట్నం మాణిక్యం పరామర్శించారు...హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించడంతో సానుభూతి తెలిపారు... హైదరాబాద్ కోక పేటలోని హరీష్ రావు, నివాసంలో సత్యనారాయణ, చిత్రపటానికి నియోజకవర్గ నేతలతో కలిసి పట్నం మాణిక్యం నివాళులర్పించారు...కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలం గంగారాం గ్రామానికి చెందిన పూలి ప్రియాంక భర్త మేదారి నవీన్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ పార్టీ కొండాపూర్ మండల అధ్యక్షులు మ్యాకం విఠల్ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నాయకత్వంలో, సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, “సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షేమ పాలన ఫలితంగా వేలాది కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి” అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల స్వాధీనం రైతుల ఆందోళన



**సంగారెడ్డి, కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

పారిశ్రామిక పార్క్ పేరుతో పేదల జీవనాధారమైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని చిన్నకంజర్ల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య మాట్లాడుతూ “ఇందిరమ్మ ఇచ్చిన భూములను లాక్కోవడం పేదలపై ఘోర అన్యాయం. పరిశ్రమల పేరుతో భూముల స్వాధీనం జీవించే హక్కుకు విరుద్ధం” అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి భూముల స్వాధీనాన్ని వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కళ్యాణ లక్ష్మి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పుల్కల్ మేజర్ న్యూస్**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆఫీస్ దగ్గర లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇచ్చారు పుల్కల్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు 44 మందికి ఇవ్వడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ 16.56.500 చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి , డిసిసి డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, అంజయ్య, బోయిని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, లింగం, మాజీ సర్పంచ్ ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఇమ్రాన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె విటల్, సంగమేశ్వర్ గౌడ్, సురేందర్ గౌడ్ ,గణపతి, సాయిలు, సత్తార్ పటేల్, మ్యాతరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



యువత ఉద్యోగం కోసం కాదు....

# ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

## చంద్రశేఖర్,అదనపు కలెక్టర్. కలెక్టరేట్లో ఘనంగా యువజన ఉత్సవాలు.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

విద్యార్థులు, యువత మంచి ఉద్యోగాలు సాధించాలన్న ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని శ్రమిస్తున్నారని ఉద్యోగాల సాధనకు కాదు ఉద్యోగాల కల్పన కోసం శ్రమించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా యువజన సంక్షేమ క్రీడల శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన జిల్లా యువజన ఉత్సవాలు, సైన్స్ ఫెయిర్ - 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తి ని భవిష్యత్తు తరాలకు అందజేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, యువత సంక్షేమం కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విద్యార్థులు,యువత లో చైతన్యం నింపేందుకు కోసం యువజన ఉత్సవాలలో భాగంయువజన ఉత్సవాలలో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, కవిత పోటీలు నిర్వహించడం ఇట్టి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కవిత్వానికి, నాట్యానికి కలలకు మనిషిని కదిలించే శక్తి ఉంటుందన్నారు. యువ నోత్సవాల్లో భాగంగా వివిధ కళా పోటీలతోపాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం కోసం ప్రభుత్వం యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖాసిం, రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు కూన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు



# మా ఊరికి రోడ్డు వేయండి



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజక వర్గంలో మిరుదొడ్డి మండల పరిదిలో అందే గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు కలిసి మారుమూల ప్రాంతం అయిన అందే గ్రామానికి రోడ్లు వేయాలని గజ్వేల్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారు మూల ప్రాంతం గ్రామమైన అందే గ్రామానికి గత ఇరువై సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేసిన రోడ్లు తప్ప, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు వేయకపోవడం, పాత రోడ్లన్నీ పూర్తి గుంతల మయం అవ్వడంతో, గ్రామం నుండి ప్రతిరోజు సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఉన్నత చదువుల కోసం కళాశాలకు వెళుతుంటే, సరైన సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు, గ్రామంలోని గర్భిణులు బాలింతలు వృద్ధులు హాస్పిటల్ లోకి వెళ్లామంటే, అంబులెన్సు రోడ్డు బాగాలేక రాకపోవడంతో, వైద్యానికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో రైతులు ఆకుకూరలు కూరగాయలు, అత్యధికంగా పండించినప్పటికీ రోడ్డు రవాణా వ్యవస్థ సరిగ్గా లేనందువల్ల పండించిన కూరగా యలు, సరైన సమయానికి మార్కెట్ కు తరలించకపోవడం వల్ల, నష్టపోతున్నామని రైతులు తెలిపారు, గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు వేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ వెంకటేశ్వర్లు, వారాల రాజు కుమార్ జేఏసీ కన్వీనర్,బుంగరి సత్తయ్య,చుక్క శంకర్,అందె ప్రవీణ్, రంగనాబోయిన కుమార్, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోయ వద్దు...



**పాపన్నపేట మేజర్ న్యూస్:**


మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన ఎల్లాపూర్ వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# జూబ్లీహిల్స్ లో జోరుగా కొనసాగుతున్న ప్రచారం...



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట డివిజన్ 4,5 వ వార్డులలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమ ప్రచారంలో మంగళవారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మన అభిమాన దుబ్బాక నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న యువ ప్రజా సంకల్పంతో నిండిన అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ఎంతో కీలకమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ పేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.



# రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న సిద్దిపేట విశాల్ మార్ట్ మేనేజర్ శ్రవణ్ కుమార్ దంపతులు..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి శ్రీ రేణుక మాతను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నవిశాల్ మార్ట్ మేనేజర్ శ్రవణ్ కుమార్ దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిసారిగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని మా కుటుంబాన్ని ఎల్లవేళలా చల్లని దీవెనలతో చూడాలని కోరుకుంటున్నామన్నారు. అదేవిధంగా వారి స్నేహితుల ద్వారా అమ్మవారి మహిమలను తెలుసుకొని చాలా రోజుల నుండి దర్శించుకోవాలని అనుకున్నాం కానీ మంగళవారం రోజున అమ్మవారిని దర్శించుకునే భాగ్యం మాకు దక్కడం ఎంతో సంతోషమని శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చీరే గాజులతో పాటు సన్మానం చేసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ క్యాషియర్ కోంఢ్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు తొలగించాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో.

**చేర్యాల మేజర్ న్యూస్....**

చేర్యాల: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలను వెంటనే తొలగించి పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని, రైతుల మనుగడకు అడ్డంకిగా తెచ్చిన ఆంక్షలను వెంటనే తీసివేయాలని %బూ×ఖూ% తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ శివారులో గల మహేశ్వరి కాటన్ ఇండస్ట్రీస్ లోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించారు అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ రైతుల పత్తిని కొనుగోలు చేయడంలో అలసత్వం చేయాలనే దురుద్దేశంతో రైతులను ఇబ్బందులకు గురిచేయాలనే చెడు ఉద్దేశంతో అనేక నిబంధనలు పెట్టిందని దీనిలో భాగంగా పత్తి రైతులు తమ కుటుంబం సభ్యులు మొత్తం ఎండనక వాననక వాతావరణ మార్పులకు తట్టుకొని నకిలీ విత్తనాలు పురుగుమందులు ఎరువుల కొరతను అధిగమించి అప్పుల పాలై పత్తి పంటను పండించి సీసీఐ మార్కెట్ కేంద్రానికి తెస్తే మార్కెట్కు తెచ్చేముందు కపాస్ కిసాన్ అనే యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, తేమశాతం 10 లోపే ఉండాలని, ఎకరానికి 7 క్వింటాళ్ల వరకే పత్తి కొనుగోలు చేస్తామని నిబంధనలను తెచ్చి రైతులను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని మన ప్రాంతంలో నేటికీ అనేక మంది రైతుల వద్ద టచ్ ఫోన్లు అందుబాటులో లేవని టచ్ ఫోన్ ఆపరేట్ చేయలేనివారుఅత్యధిక సంఖ్యలో రైతులు ఉన్నారని వేరే వారి ఫోన్లలో స్లాట్ బుక్ చేస్తుండగా సిగ్నల్ సమస్యలు ఓటిపి సమస్యలు అడ్డంకిగా వస్తున్నాయని రైతులకు ఈ కపాస్ కిసాన్ యాప్ గురించి ఏమాత్రం అవగాహన ప్రభుత్వం కల్పించకుండానే ఈ యాప్ ను ప్రవేశపెట్టిందని మరియు ఈ సంవత్సరం అకాల వర్షాల వల్ల పత్తి పంట వర్షాలకు పూర్తిగా తడిసి ముద్దయిపోయిన పరిస్థితి ఉందనీ తుఫాను వర్షపు వాతావరణ పరిస్థితుల్లో తేమ10 శాతం రాకపోవడం తో సిసిఐ కేంద్రానికి వచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రం వారు తిరస్కరిస్తున్నారని గత్యంతరం లేక మళ్లీ తిరిగి ఇంటికి తీసుకుపోవడం జరుగుతుందని, అదేవిధంగా ఒక ఎకరాకు గతంలో 12 క్వింటాళ్ల వరకు పత్తిని సిసిఐ కొనుగోలు చేసే నిబంధన ఉండేదనీ దీన్ని 7 క్వింటాళ్ల వరకే కుదించడం వల్ల మిగిలిన పత్తిని రెండవసారి ఏరిన పత్తిని అమ్ముకునే దానికి ఆస్కారం లేకుండా పోతుందని ఈ విధమైన అర్థరహితమైన ఆంక్షలను పత్తి రైతుల పైన కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మోపుతూ విదేశాల నుండి పత్తిని మన దేశానికి దిగుమతి చేసుకుంటూ విదేశీ దిగుమతి పత్తికి సుంకాలను తగ్గించి విదేశీ రైతులకు లాభాలు చేకూర్చి మన దేశ రైతులను నష్టపరిచే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఈ నిబంధనలను వెంటనే తొలగించి స్లాట్ బుకింగ్ పద్ధతి కాపాస్ కిసాన్ యాప్ను తొలగించాలని ఎకరాకు 12 కింటల వరకు పత్తి కొనుగోలు చేపట్టాలని తేమ శాతాన్ని 20 వరకు పెంచాలని రైతులను నష్టపరిచే ఈ విధానాలను తొలగించి పత్తి కొనుగోలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆంక్షలు తొలగించకుండా మొండిగా వ్యవహరిస్తే రైతులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని అర్థరహితమైన ఈ ఆంక్షలను తొలగించే వరకు తెలంగాణ రైతు సంఘం రైతులకు మద్దతుగా పోరాడుతుందని పత్తి రైతులకు అండగా నిలుస్తూ నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆముదాల నర్సిరెడ్డి, ఇర్రి ధర్మారెడ్డి, దొండకాయల సంపత్, అమరగోండ మల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ..



మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రామాయంపేట మాజీ మున్సిపల్స్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ బాదే చంద్రం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతల రాములు విద్యాకర్ ,తదితరులు ఉన్నారు.

# ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభం



**రామాయంపేట మేజర్ న్యూస్**

ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. సీరియల్ పద్ధతిలో కొనుగోలు జరపడం జరుగుతుందని పేర్కొన్నారు. తేమశాతం 14 ఉండేలా చూడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బురాని మంగమ్మ, వాణి, రజిత, కావేరి, రైతులు చాకలి రవి, అందే స్వామి, మ్యాదరి ప్రభాకర్, పట్ల స్వామి, బోయినీ బాలరాజు, రమేష్ ఉన్నారు.

## నేడే 'సిద్ధప్ప ఆశ్రమంలో గురుపూజోత్సవం'

**సిద్ధిపేట ప్రతినిధి/కోహెడ ,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని గుండారెడ్డిపల్లిలో సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో నేడే కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నారు. తెలంగాణ వేమనగా ప్రసిద్ధిగాంచిన సిద్ధప్ప విగ్రహం వద్ద ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళ వారం రోజున విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. సిద్ధప్ప వరకవి చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు జరుపునున్నట్లు తెలిపారు అనంతరం ఆశ్రమంలో గల సిద్ధప్ప వరకవి సమాధి వద్ద గురుపూజోత్సవం, కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించబడుతాయని అన్నారు. సరస్వతీ పూజ, గాయత్రి యజ్ఞం, భజనలతోపాటు అన్నదాన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి సిద్ధప్ప భక్తులు, అభిమానులు, శిష్యులు అధిక సంఖ్యలో తరలి వస్తారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు .

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం....

**మిరుదొడ్డి,మేజర్ న్యూస్......**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్నెబోయిన అశోక్ గౌడ్ అన్నారు. మంగళ వారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారు అని అన్నారు. ఇన్నేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదు అని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అవుతుంది అని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.......**



మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి మల్లేశం మంగళ వారం రోజున పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పండించిన రైతులు 14 శాతం తేమ వచ్చేలా ఎండబెట్టుకుని మార్కెట్ కి తేవాలని సూచించడం జరిగింది. ఎవరు కూడా దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఇచ్చిన కొనుగోలు కేంద్రంలో పంటను అమ్ముకుని మద్దతు ధర పొందాలని అన్నారు. ఆకస్మికంగా వచ్చే వర్షాలకు మొక్కజొన్న పంట తడవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రేఖ తో పాటు మార్కెటింగ్ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

## అధికారులతో సమీక్షా సమావేశం

# నిర్వహించిన జిల్లా కలెక్టర్




**సిద్ధిపేట ప్రతినిధి/ హుస్నాబాద్, మేజర్ న్యూస్....**

హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అధికారులందరితో కలిసి కొత్త బట్టల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అర్ అండ్ బి శాఖ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణ పనుల్లో 90 శాతం చెట్లు తొలగింపు పూర్తి, ఎలక్ట్రిక్ లైన్ తొలగించడం అన్ని జాగ్రత్తలు తీసుకుని తొలగించాలని ఆదేశించారు. కోహెడ నుండి సముద్రాల రోడ్ బి టి రోడ్ పనులు 15 రోజులు పూర్తి చెయ్యాలన్నారు. హుస్నాబాద్ నుండి రామవరం రోడ్ అక్కన్న పెట నుండి కొత్తకొండ రోడ్ పనులు మరియు ఇతర భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాలు హుస్నాబాద్ మండలం లో కూచనపల్లి, మడత అక్కన్న పెట మండలంలో గొల్లపల్లి, గౌరవెల్లి, చౌటపల్లి, గుబ్బాలి, కట్కూరు, రేగొండ, శ్రీరామ్ తండా, పంతులు తండా, కుందన్వానీ పల్లి, రామవరం, మల్చెరువు తండా కోహెడ మండలంలో ధర్మారం, వరికోలు, నకిరేకొమ్ముల, పరివేద, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవన పనులు జరుగుతున్నట్లు డిసెంబర్ చివరకల్ల నిర్మాణం పూర్తి చెయ్యాలన్నారు. గాంధీ నగర్, పొట్లపల్లి, బల్లునాయక్ తండా, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బంజేరుపల్లి, చౌటాకుంట తండా, పెద్ద తండా, దుబ్బ తండాబత్తుని వాణి పల్లి భూమి కొరత భూమి కొరత భూమి కొరత ఉందని గ్రామాల్లో పాత జీ పి భవనం వేరొక స్థలం గూర్చి ఇంజనీర్ గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, కాంపౌండ్ వాల్ లు జనవరి లోపు పూర్తి అయ్యేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ కింద చేపట్టిన పనులు, పి ఎచ్ సి, సబ్సెంటర్ భవన నిర్మాణాలు మరియు పి ఎచ్ సి, సబ్సెంటర్ మేజర్ మైనర్ రిపేర్లు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తి చెయ్యాలన్నారు.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం మరియు సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ ఉపకేంద్ర పనులు పురోగతిలో ఉన్నవి పూర్తి చెయ్యాలని పూర్తి అయిన వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో వేగం పెంచాలని వరి కోతలు పూర్తి అవుతున్నాయి కావున ఇప్పుడే మంచి సమయం రైతులను కలిసి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.



## బిఆర్ఎస్ నేతకు మాతృ వియోగం



**మిరిదొడ్డి,మేజర్ న్యూస్.......**

మండల కేంద్రంలో మంగళ వారం రోజున మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నేత తోకల నగేష్ రెడ్డి తల్లి తోకల దుర్గమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం రోజున మరణించింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి తో పాటు ఆయా పార్టీల నేతలు కార్యకర్తలు మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల పని తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి/ వర్గల్, మేజర్ న్యూస్**



మండలంలోని శ్రీ రామాంజనేయ ఆగ్రో ఇండస్ట్రీ మరియు మహాదేవి ఆగ్రో మిల్లు లను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున క్షేత్రస్థాయిలో సందర్శించి మిల్లుల లో వడ్ల నుండి పారా బాయిల్డ్ రైస్ తయారీ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోనే అతి పెద్ద యంత్రాలతో ఎక్కువ మొత్తంలో వరి ధాన్యం అయినను రైస్ చేసేలా మిల్లులను నిర్మించామని యజమానులు కలెక్టర్ కి తెలిపారు. మిషన్లలో రైస్ ను చెక్ చేశారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుండి వరి ధాన్యం మిల్లులకు తరలించడం కోసం బ్యాంక్ గారంటీ ఇవ్వాలని మిల్లర్ యజమానులకు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాల ప్రకారం జిల్లా సివిల్ సప్లై అధికారుల సహకారంతో ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డి ఎం సిఎస్ ప్రవీణ్, డిసిఎస్ ఓ తనూజ, తహసిల్దార్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో మంగళ వారం రోజున జిల్లా మరియు మండల సర్వే ల్యాండ్ శాఖ సంబంధించిన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భూ భారతీ అప్లికేషన్లు డిస్పోజల్ లో సర్వే అధికారుల పాత్ర కీలకం అని తెలిపారు. ఎఫ్ లైన్ పిటిషన్, ఆపిల్స్, డి మార్కెటింగ్ లు, ప్రజావాణి అప్లికేషన్స్ డిస్పోసెల్ ప్రక్రియ గూర్చి ఆరా తీసి గత కొంత కాలంగా పెండింగ్ పిటిషన్లు ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి యుద్ధ ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి నెల మండల సర్వేయర్ లు ఆయా తహసిల్దార్ కి టూర్ డైరీ లు సమర్పించాలనీ తెలిపారు. టిజిఐఐసి వాళ్లకు అందించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్ డిస్పోసెల్ చేయాలన్నారు. గతంలోని జిల్లాకు సంబంధించిన సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్రపరచుకోవాలనీ సర్వేల్యాండ్ ఏడి వినయ్ కుమార్ ను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్స్ ఫీల్డ్ వెరిఫై చేసి డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్ లను ఫీల్డ్ విసిట్ చేయించాలని మండల సర్వే అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. సర్వే శాఖపైన ఉన్న అపోహలు అన్ని తొలగిస్తూ శ్రద్ధగా ప్రతి అధికారి విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని సర్వే శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిసెంబర్ లోపు డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 22 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మీ,చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మహిళా సోదరీమణులకు 22 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించామన్నారు. భవిష్యత్తులో రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, దేమే యాదగిరి, గరుగుల శ్రీనివాస్, సుధాకర్,బన్నీ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,అందే స్వామి, సుధాకర్, సామల మహేష్, వినోద్ నాయక్, భాస్కర్ గౌడ్, బొమ్మెన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట మండలం నుండి చేగుంట మండల కేంద్రం వరకు

# డబుల్ రోడ్డు వేయాలి.



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం నుండి చేగుంట మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు వేయాలని రామాయంపేట మండలంలోని డి ధర్మారం గ్రామస్తులు నిజాంపేట మండలానికి చెందిన నాయకులు కొందరు కలిసి మెదక్ శాసనసభ్యులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతిపత్రం అందజేయడం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందలేదని రోడ్ల వ్యవస్థ సరిగా లేనందున అభివృద్ధి కొంటుపడిందన్నారు. హైవే రోడ్డు వేసినట్లయితే నందిగామ, జడ్చర్ తండా, బచ్చు రాజు పల్లి, రాయిలాపూర్, శివాయపల్లి, పులిమామిడి , ,ధర్మారం, చిటోజ్ పల్లి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతంలో యువతి యువకులు పైసలు చదవడానికి హైదరాబాద్ వెళ్లాలంటే అనేక అవస్థలకు గురవుతున్నారని పేర్కొన్నారు. వర్షాలు రావడంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్లు తెగిపోవడంతో రవాణా సౌకర్యాలు లేక యువతి యువకులకు చదువుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిజాంపేట మండలం నుండి చేగుంట మండలం వరకు హైవే రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు.

# పేటకు చేరుకున్న అయ్యప్ప స్వాములు పాదయాత్ర

## డిసెంబర్ 14న అయ్యప్పను దర్శించుకోనున్న స్వాములు..

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనార్థం గురు వినాయక స్వామి ఆధ్వర్యంలో బాన్సువాడ నుండి పాదయాత్రగా బయలుదేరి సుమారు వందమంది అయ్యప్ప స్వాములు మంగళవారం పెద్ద శంకరంపేటకు చేరుకున్నారు. గ్రామంలో అడుగుపెట్టగానే స్థానిక నాయకులు మురళి పంతులు ఆధ్వర్యంలో భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో కీర్తి శేషులు అసూరి శేషాచార్య జ్ఞాపకార్థం కుమారులు రామచంద్ర స్వామి, వేణుగోపాల చారి,మురళీ పంతులు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప నామస్మరణతో కళ్యాణమండపం మారు మోగింది. భక్తి భావంతో సేవ చేయడం సర్వలోక సేవ అని అసూరి మురళి పంతులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర చారి, పాండు, సుధీర్ చంద్ర, దేవేందర్,అయ్యప్ప స్వాములు, కన్యస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో గ్రామసభ..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం స్పెషల్ అధికారి డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో డైలీ మార్కెట్ సంబంధించి డైలీ కూరగాయల విక్రయదారులకు నూతన షెడ్లు నిర్మించేందుకు చర్చించామని తెలిపారు. అలాగే గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా కృషి చేస్తామన్నారు. గ్రామంలోని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఏ రవితేజ, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, అంగన్వాడీ టీచర్లు రేణుక, మణెమ్మ, కారోబార్ కొండల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేటమండల పరిధిలోని నగరం గ్రామంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ , రామాయంపేట ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, నిర్వాహకులు కేతావత్ సురేష్, పాత్లోత్ శంకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగ్లోత్ దేవేందర్, ఉప్పలయ్య, మోహన్,నాజాం,అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# అమ్మను నమ్ముకుంటే అన్ని శుభాలే:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.**

కొల్చారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు అమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని గౌడ సంఘం సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం 25 వ మంగళవారం నాడు సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ రాజగౌడ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్,శివకుమార్ గౌడ్,సుధాకర్ గౌడ్, కిరణ్ గౌడ్, పాపగౌడ్, నారాయణగౌడ్, మహేష్, చారి, సభ్యులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**- పద్మజారాణి డి ఆర్ ఓ.**
**కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలి.**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగం నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మత్తు పదార్థాల నియంత్రణ చర్యల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆరోగ్య, విద్య, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, అలాగే కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పరిస్థితులు, వాటి ప్రభావం, నియంత్రణ చర్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ౧- మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు . కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలని అన్నారు .యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువతలో డ్రగ్ వ్యసనం పెరగకుండా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యసన నిర్మూలన కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖతో పాటు ఆరోగ్య శాఖ సంయుక్తంగా కౌన్సెలింగ్ సెంటర్లు, రీహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసు విభాగం అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. సమావేశంలో డి ఈ ఓ వెంకటేశ్వర్లు , ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మత్తులు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్.**



టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామ శివారులో జోగిపేట్ వెళ్లే దారి వర్షానికి గుంతలుగా మారింది ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు అక్బర్ బాషా. అంబర్ పాషా ఇద్దరు అన్నదమ్ములు వారి సొంత నిధులతో గుంతలుగా మారిన రోడ్డును మట్టితో పూడి చేస్తున్నారు . అక్బర్ బాషా అక్బర్ భాషకు దన్నారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు గ్రామం నుండి జోగుపేట వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాము పది సంవత్సరాల నుండి వర్షం పడినప్పుడు అల్లా ఈ రోడ్డు గుంతల మయంగా మారుతుంది ఆటోలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది ఉందని ఆ గ్రామ ప్రజలు అన్నారు గ్రామ టిఆర్ఎస్ నాయకులు అక్బర్ భాషకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వీరితో పాటు గ్రామ టిఆర్ఎస్ నాయకులు శ్రావణ్. నర్సింలు. మోహన్. యాదయ్య. పాపయ్య. లు ఉన్నారు



## గ్రామస్తులకు అవగాహన

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం గుండ్రెడ్డి పల్లి అటవీ శివారులో చిరుత పులి సంచరించడం పై మంగళవారం అటివీ శాఖ సెక్షన్ అధికారి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కొండ్రెడ్డిపల్లి లో చిరుత పులి సంచరిస్తున్నందున ఒంటరిగా వెళ్ళరాదని మేకలను, దూడలను, గొర్రెలను, పశువులను, అటవీ ప్రాంతంలో తీసుకు వెళ్లొద్దని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ చిరంజీవి, గ్రామ ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**మునిపల్లి మేజర్ న్యూస్ :-**

మండలంలోనిఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం నాడు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, ఏపీసీఎస్ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు బుర్కల పాండు, యాదయ్య, మాజీ సర్పంచులు రాములు, విఠల్ రెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు రహీం, నాయకులు సంగమేశ్వర్, శంకరయ్య, నాగేష్, ప్రభాకర్, ఇస్మాయిల్, నరేష్, సురేష్ తదితరులుపాల్గొన్నారు.

## ఛలో ఇందిరా పార్క్ నిరసన దీక్షలో పాల్గొన్న రెడ్డి జాగృతి నాయకులు




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :-**

రాష్ట్ర రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించిన ఛలో హైదరాబాద్ , ఇందిరపార్క్, రెడ్ల నిరసన దీక్షలో న్యాల్కల్ మండల్ రెడ్డి జాగృతి అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సంఘం నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ వర్గాలకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ లో అర్హత మార్కులను 90 నుండి 75 కు తగ్గించడంతో పాటు ఈడబ్ల్యుఎస్ వర్గాలకు కేటాయించి మిగిలిపోయిన పోస్టులను ఆ వర్గాలతోనే బ్యాక్ లాగ్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ) అన్ని పోటీ పరీక్షలలో వయోపరిమితి సడలించాలని, జాతీయ ,రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యుఎస్ కమిషన్ ఏర్పాటుచేయాలన్నారు. రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి కార్పొరేషన్ నిధులు కేటాయించాలని, విద్యా - ఉద్యోగ అర్హత పరీక్షలకు రుసుములు తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేకుంటే రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మరింత పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అన్నదాన వితరణ

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రాల్లో వెలసిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తుల కోసం పట్లోళ్ల హరిత జనార్దన్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సభ్యులు, మహిళ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 8,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ఉంటాయి - చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండవా రాష్ట్రంలో వివిధ కాలేజీల కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధం తప్పదని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాష హెచ్చరించారు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గరగా మూడు సంవత్సరాలు, గడుస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. గత సంవత్సరం కాలేజి యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా బంద్ డిగ్రీ మరియు పీజీ ఇతర కాలేజీలు బందు, చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు.ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చర్యలకు సీపీఎం వినతి

**కంది, నవంబర్ 4 :మేజర్ న్యూస్**



జిల్లాలో అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం నాయకులు మంగళవారం కంది ఆర్టీఏ కార్యాలయ సూపరింటెండ్ శ్రీకాంత్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూజిల్లాలో సుమారు 138 క్రషర్ల ద్వారా ప్రతిరోజూ వందలాది వాహనాలు అధిక లోడుతో రవాణా జరుగుతోందని తెలిపారు. అధికారులు తనిఖీలు చేయకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రవాణా శాఖ అధికారులు అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని జయరాజ్ విమర్శించారు.'మీడియాలో వార్తలు వచ్చినా అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకోని అధికారులు.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామం నుండి కూటిగల్ గ్రామానికి వెళ్లే వీరు గ్రామాల మధ్య బిటి రోడ్డు ఇటీవల కురిసిన వర్షానికి పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. అటుగా వెళ్లే వాహనదారులు రైతులు ప్రమాదాలకు గురైతున్న అధికారులు తమకు ఏమి పట్టనట్టుగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు మార్గంపై ప్రమాదాన్ని ఎరుగక అటుగా వెళుతున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వాహనదారులు రైతులు ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## కంది ఆర్టీఏ కార్యాలయం ఎదుట దుర్ఘటన

కంది మేజర్ న్యూస్.

కంది గ్రామం లో మంగళవారం ఉదయం విషాదంలో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళ్తే లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన 70 ఏళ్ల లక్ష్మీబాయి రోడ్డు వివరాల్లోకి వెళ్తేదాటుతుండగా ఎదురుగా వచ్చిన క్రేన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. ఘటన కంది సమీపంలోని ఆర్టీఏ కార్యాలయం ముందు చోటు చేసుకుంది. వృద్ధురాలు మార్కెట్‌కు వెళ్తుండగా, రోడ్డుపై వేగంగా వచ్చిన క్రేన్ ఆమెను ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే అక్కడి ప్రజలు ఒక్కసారిగా తేరుకోలేకపోయారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం వెల్లువెత్తింది."ఆర్టీఏ కార్యాలయం ఎదుట ప్రతి రోజూ వాహనాలు ఎడా పెడా నిలిపేస్తున్నారు. రోడ్డు సగం పార్కింగ్‌లా మారింది. అధికారులు మాత్రం చూడనట్టు చూస్తున్నారు" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధురాలి మరణంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

## వనదుర్గమ్మను దర్శించుచుకున్న స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆయన వెంట సభ్యులు ఓరగంటి ఆనంద్,కొంతమ్ గోవర్ధన్ రెడ్డి,రంగినేని శారద, ములుకుంట్ల భారతి,భుక్య జ్యోతి తదితరులు ఉన్నారు



## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు స్పష్టం చేశారు.జిల్లా పర్యటనలో భాగంగా ఆశ్రమ పాఠశాల కౌడిపల్లి ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు,విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.తల్లి తండు)లతో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మాసహారం ,చికెన్ పెట్టడం లేదని చెప్పారని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు.ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, విద్యార్థులను నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు.ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యుల వెంట డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## పశు ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోనీ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు వేసి, బోర్డ్, చార్టర్ బోర్డ్ వ్రాపియడం తోపాటు 4 ఆఫీస్ కుర్చీలను




ఆ శాఖ అసిస్టెంట్ పశు వైద్యాధికారి లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా 20వేల రూపాయలు జీతం డబ్బులు హెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాత పాడు బడిన భవనం ను కొత్త హంగులతో నూతన ఒరవడి తో తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి నీ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ తోపాటు లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320డి సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్తలు మంగళవారం పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించి లింగమూర్తి నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ లింగమూర్తి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, చేగుంట క్లబ్ శంభుని శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, సంజీవ్, రామచంద్రం, నాగరాజు, రవి, పశువైద్య సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.